క్లుప్తంగా

కుల గణనపై వలంటీర్లకు అవగాహన



కుల గణనపై అవగాహన కల్పిస్తున్న ఏపీ ప్రసాద్

చీమకుర్తి: కుల గణనపై సంతనూతలపాడు మండల పరిషత్ ఏఓ ప్రసాద్, ఈఓఆర్డీ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లకు, సచివాలయం సిబ్బందికి అవగాహన కల్పించారు. కులాల వారీగా గ్రామాల్లోని ప్రజల వివరాలను వారి కులాల గురించిన సమాచారాన్ని సేకరించాలని అవగాహన కల్పించారు. ఈ నెల 27 నుంచి ప్రారంభించి వారం లోపు కుల గణన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

స్వాములకు అన్నదానం



కనపర్తిలో స్వాములకు అన్నదానం చేస్తున్న వారా వీర్రాజు

నాగులుప్పలపాడు: కార్తీకమాసం సందర్భంగా జగనన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని జగనన్న ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్ వారా వీర్రాజు తెలిపారు. మంగళవారం కనపర్తి పల్లెపాలెంలోని రామాలయంలో మాట్లాడుతూ అందరి ఆశీస్సులతో మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి గెలవడానికి అందరి ఆశీర్వాదాలు కావాలని కోరారు. 22న ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని వాసన్న ఆధ్వర్యంలో జరగనున్న వై ఏపీ నీడ్స్ జగన్ జయవంతం చేయాలని కోరారు. శ్రీనివాసరావు, గోపిరెడ్డి, కోటిరెడ్డి, తిరుపం రెడ్డి, ఆంజనేయులు, శివప్రసాద్ ఉన్నారు.

ఘనంగా టెలివిజన్ ఆవిర్భావ దినోత్సవం

ఒంగోలు మెట్రో: ప్రపంచ టెలివిజన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒంగోలు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం బాపూజీ కాంప్లెక్స్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. టెలివిజన్ రూపకర్తలైన ఫిలిప్స్ ఫ్రాన్స్ వర్త్, జాన్ లోగి బైర్డ్‌కు నివాళులర్పించారు. సంస్థ సీనియర్ నాయకులు పొన్నం హరిబాబు కేకు కట్ చేసి యూనియన్ సభ్యులు మిఠాయిలు పంచి వేడుకలు జరుపుకున్నారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, బొడ్డు నరసింహారావు రాజు, యూనియన్ సభ్యులు కోనంకి చిరంజీవి, ఎన్వీ సుబ్బారావు, జయరాజు, డేనియల్, కె. శ్రీనివాసరావు యం. శామ్యూల్ షేక్ సుభాని సన్మానించారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఒంగోలు టౌన్: విద్యార్థులు సమాజంలో జరుగుతున్న నేరాలపట్ల అప్రమత్తతతో పాటు అవగాహన కలిగి ఉండాలని పోలీసు ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. ఆర్.దామోదర్ అన్నారు. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలు, ఒంగోలు పోలీసు కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డి.లక్ష్మణ్, ఆక్స్‌ఫర్డ్ ప్రిన్సిపాల్ శివ నాగలక్ష్మి, సీఐలు వెంకటేశ్వరరావు, సీహెచ్ సుబ్బారావు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అందరికీ లబ్ధి

మద్దిపాడు: జగన్న ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలంటే పేద బడుగు బలహీన వర్గాలకు పథకాలు అందించినందుకు, విభేదాలు లేకుండా అందరికీ పథకాలు అందిస్తున్నందుకు ముఖ్యమంత్రిగా సీఎం జగనన్నే ఉండాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అన్నారు. ప్రతి వర్గానికి ఆయన చేసిన మేలు ఒక్కసారి గుర్తు చేసుకుంటే వేరే వ్యక్తులకు ఓటు వేయాలనిపించే పరిస్థితి ఉండదని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏపథకాలు అందిరికీ వర్తించాయో తెలపాలన్నారు. కేవలం జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే పెన్షన్లు ఇచ్చారని ప్రస్తుతం 1వ తేదీ తెల్లవారుజామునే వలంటీర్ల ద్వారా అందిస్తున్నారన్నారు. కొలచనకోట గ్రామానికే సుమారు 10.5 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. గ్రామానికి అందుతున్న పథకాల పట్టికను ఎంపీపీ ఆవిష్కరించారు. మజీద్ మాస్టర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఘడియపూడి సర్పంచ్ రామాంజనేయులు, నాగమల్లీశ్వరి నారా సుబ్బారెడ్డి కొలచనకోట సర్పంచ్ డొక్కా మరియమ్మ, సుబ్బయ్య, సింగయ్య, హరిబాబు మస్తానమ్మ పాల్గొన్నారు.



పట్టికను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డితో పార్టీ నాయకులు

ప్రజాభిమానం జగన్‌కే ఉంది

నాగులుప్పలపాడు: పేద, మధ్య తరగతి, సామాన్య జనాలు కూడా నేడు ఆత్మగౌరవంతో తమ జీవితాలను కొనసాగిస్తున్నారంటే అది ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి తమ ప్రజల పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలేనని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం అమ్మనబ్రోలు సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వ్యక్తి జగనన్న అని తిరిగి మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలే బలంగా కోరుకుంటున్నారన్నారు. సర్పంచ్ బత్తుల రవీన, ఈవోఆర్డీ కుమారి, కోయి హనుమయ్య, కరిముల్లా, హనుమంతరావు ఉన్నారు.

చీమకుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత సంతనూతలపాడు మండలం ఎండ్లూరు సచివాలయం పరిధిలో రూ.21 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అన్నారు. మంగళవారం ఎండ్లూరు గ్రామంలో నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో చెంచిరెడ్డితో పాటు జెడ్పీటీసీ దుంపా రమణమ్మ పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ ఎస్.పుల్లయ్య, దుంపా యలమందారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బూదవాడ సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై స్థానిక లబ్ధిరులకు అవగాహన కల్పించారు. మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ జనరాజుపల్లి మరియమ్మ, ఎంపీటీసీ చిన్నపురెడ్డి సుశీలమ్మ, సామ్యేల్, పాపిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఒంగోలు సిటీ: పార్టీలకు అతీతంగా కుల, మత, వర్గ విచక్షణ లేకుండా అర్హతే కొలమానంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. మంగళవార 18వ డివిజన్‌లోని వెంగముక్కలపాలెంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో పాల్గొని ముఖ్య అతిథిగా మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి సురక్ష పేరుతో ప్రజలకు వైద్యసేవలు అందించారని కొనియాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి 95 శాతం పైగా సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. మీ గ్రామంలో లబ్ధిదారులకు 15 కోట్ల76 లక్షల 36 వేలు రూపాయిలు చేరాయన్నారు. వృద్ధులకు అందించే పింఛన్ వచ్చే జనవరి నుంచే 3 వేల రూపాయిలు అందజేస్తారన్నారు. పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా.. సంక్షేమ పథకాలు మళ్ళీ మళ్ళీ కావాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలన్నారు. గత ప్రభుత్వాల నుంచి డైరెక్టుగా అర్హులైన వారు లబ్ధి పొందారా అని ప్రశ్నించారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ వారికి అనుకూలంగా ఉండే వారికే పథకాలు ఇచ్చారన్నారు.నాడు-నేడు పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్చారని కొనియాడారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఎంఈ జాని, డి.పద్మజ, ఎం.ఎల్.ఓ.రాజేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాల



అమ్మనబ్రోలులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్



చీమకుర్తి: సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న దుంపా చెంచిరెడ్డి



సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

కళామిత్ర మండలి కరపత్రాల ఆవిష్కరణ

ఒంగోలు మెట్రో: మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి వారి చేతుల మీదగా ఈ నెల ఇరవై ఆరు వ తేదీ ఆదివారం ఉదయం యన్టీఆర్ కళాక్షేత్రం లో జరిగే కళామిత్రమండలి 17వ వార్షికోత్సవ కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న కళామిత్ర మండలి తెలుగు లోగిలి జాతీయ అధ్యక్షుడు డా.నూనె అంకమ్మరావును అభినందించారు. నరసం గౌరవ అధ్యక్షురాలు కళామిత్రమండలి అవార్డ్స్ కమిటీ చైర్మన్ తేళ్ల అరుణ, కళామిత్ర మండలి ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి, శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, డా.మున్నంగి రాజకుమారి, నూకతోటి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగే సభలో సినీ గేయ రచయిత భువనచంద్రకు నూనె వెంకాయమ్మ వెంకటరత్నం స్మారక జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయడంతోపాటు జాతీయ రాష్ట్ర స్థాయిలో మొత్తం 27 మందికి కళామిత్ర ప్రతిభా పురస్కారాలను ప్రముఖుల చేతుల మీదుగా అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి

రూడ్ సెట్‌లో ఉచితంగా బ్యూటీ పార్లర్ శిక్షణ

ఒంగోలు టౌన్: స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా డిసెంబర్ 4 నుంచి నెల రోజులపాటు మహిళలకు బ్యూటీ పార్లర్ ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు రూడ్ సెట్ డైరక్టర్ పి. ప్రతాప్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి ఉండాలని, వయసు 18 నుంచి 45 సంవత్సరాల్లోపు ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రూడ్ సెట్ ట్రెయినింగ్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. 9492583484 కు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

ఓట్ల సవరణలో అలసత్వం వద్దు

నాగులుప్పలపాడు: ఓట్ల చేర్పులు, మార్పుల్లో ఎలాంటి అలసత్వానికి తావివ్వొద్దని ఎలక్షన్ రోల్ పరిశీలనాధికారి, కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ పోలా భాస్కర్ తెలిపారు. మంగళవారం నిడమానూరు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆయన..బీఎల్వోలు ప్రస్తుతం చేస్తున్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 లో కొత్త ఓట్లు చేర్చడం, మరణించిన ఓట్లు తొలగింపు, బదిలీ వంటి ఓట్లపై ఎప్పకప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు.



మాట్లాడుతున్న ఎలక్షన్ రోల్ పరిశీలనాధికారి పోలా భాస్కర్

అందరి కోసం కుల గణన



కొత్తపట్నం: మాట్లాడుతున్న తహసీల్దార్ రమణారావు

కొత్తపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనను విజయవంతం చేయాలని తహసీల్దార్ బీవీ రమణారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కులగణనపై పంచాయతీ కార్యదర్శిలు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లతో శిక్షణ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులందరికీ చేరాలన్న సంకల్పంతో కులగణన చేపడుతోందన్నారు. ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, డీటీ అర్జున్‌రెడ్డి, ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, ఏవో మోహన్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ నాంచార్లరెడ్డి, పశువైద్యాశాఖ డాక్టర్ శోభ, ఎంఈవో పద్మావతి, ఏఈవో రత్నజ్యోత్స్న, ఏపీఎం రజీయా సుల్తాన్ బేగం పాల్గొన్నారు.

వాసవి క్లబ్ అవార్డుల ప్రదానం



అవార్డులు అందుకుంటున్న సభ్యులు

ఒంగోలు మెట్రో: జిల్లా వ్యాప్తంగా ఉన్న 68 క్లబ్ సభ్యులు 50 లక్షల రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించారని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ ఉమా అన్నపూర్ణ అన్నారు. వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సేవా సంస్థ జిల్లా 205 గవర్నర్ ఊటుకూరు ఉమా అన్నపూర్ణ అధ్యక్షతన స్థానిక ఢిల్లీ హైవేస్‌లో జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారంనిర్వహించారు. సంవత్సర కాలంగా అత్యుత్తమమైన సేవా కార్యక్రమాలు నిర్వహించిన పలు క్లబ్స్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులను సత్కరించారు. అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుడు గంపా నాగేశ్వరరావు, అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు సిద్ధ సూర్యప్రకాష్ రావు, జిల్లా క్లబ్ అధికారులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకం

ఒంగోలు మెట్రో: కార్తీక మాసంలోని తొలి మంగళవారం గంగా అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలోని ఉపాలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మంగళవారం అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, కార్య నిర్వహణ అధికారి డి. రజనీ కుమారి, సభ్యుడు కుర్రా ప్రసాద్ బాబు పాల్గొన్నారు.



స్వామి పూజలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు

పంటల పరిశీలన

ఒంగోలు సెంట్రల్: పుంసా హైడ్రోజల్ వినియోగంపై బెట్టను సైతం తట్టుకోవగలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ అన్నపూర్ణ అన్నారు. పి. గుడిపాడులో మంగళవారం మినుము, కంది, పొగాకు, వరి పొలాలను పరిశీలించారు. పుంసా హైడ్రోజల్ వేసిన మినుము పంటకు వేయని మినుము పంటకు ఉన్న తేడాను రైతులకు వివరించారు. వరి పంటలో జీవన ఎరువులు వేసిన రైతుల పొలంను పరిశీలించి నత్రజని, భాస్వరం ఎరువులను తగ్గించి వేసుకోవాలని చెప్పారు. పొటాష్ ఎరువులు వేయటం వలన పురుగులు, తెగుళ్ల తట్టుకునే శక్తి పెరుగుతుందని తెలిపారు. డీఆర్‌సీ వీవీ శేషమ్మ, వీఏఏ సీహెచ్ వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సేవలు ప్రశంసనీయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, నాయకులు

మద్దిపాడు: కరోనా ప్రపంచాన్ని వణికిస్తున్న సమయంలో ధైర్యంగా గ్రామాల్లో తిరుగూ కరోనా బారిన పడిన వారిని గుర్తించి వారికి సరైన సమయంలో వైద్యం అందించిన వైద్యశాఖ సిబ్బందిని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ప్రత్యేకంగా ప్రశంశించారు. మంగళవారం మల్లవరం విజయభవన్‌లో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు అంగన్‌వాడీ వర్కర్లకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో నియోజకవర్గంలో ముఖ్యంగా మద్దిపాడు మండలంలో వైద్యశాఖ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర వహించారన్నారు. వారిని సత్కరించుకోవడానికి తాను ప్రత్యేకంగా ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యశాఖ సిబ్బందికి అంగన్‌వాడీ వర్కర్లకు ఆయన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారికి భోజన ఏర్పాట్లు చేశారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి బెజవాడ రాము, గుద్దపాతల రవి, పోతినేని శ్రీనివాసరావు, రాయపాటి రమేష్, ఎర్ర దశరథ, సన్నపురెడ్డి రమణమ్మ, జయమ్మ వైద్య ఆరోగ్యశాఖ ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

వరి పంటలో మెళకువలు పాటించాలి

నాగులుప్పలపాడు: బెట్ట పరిస్థితులు, అగ్గి తెగులు వంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు వరి పంట పండించే రైతులు మెళకువలు పాటించాలని బాపట్ల ఏరువాక కేంద్రం సైంటిస్టులు డా. సురేఖవాణి, ఓబయ్య అన్నారు. మంగళవారం తిమ్మసముద్రం గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాంట్ క్లినిక్ అనే అవగాహన కార్యక్రమంను రైతులకు ఏర్పాటు చేశారు. వరి పంటలో వచ్చే అగ్గి తెగులు పంటపై రైతులకు అవగాహన కల్పించారు. ఫౌండేషన్ మేనేజన్ యాకోబు, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న సురేఖవాణి

బాలికలు మనోధైర్యంతో ముందుకు సాగాలి



బాలికలకు బహుమతులు అందిస్తున్న ఎంపీ మాగుంట

ఒంగోలు సెంట్రల్: బాలికల జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ప్రకాశం భవన్ స్పందన హాలులో మంగళవారం బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాగుంట మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాలికల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనేక సంక్షేమ, సంరక్షణ కార్యక్రమాలు అందిస్తున్నారని చెప్పారు. వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు, పౌష్టికాహారం చిన నాటి నుంచే అందించేందుకు క్షేత్ర స్థాయిలో ఐసీడీఎస్ ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. బాల్యవివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన ఆవశ్యకత వివరించారు. జిల్లా అగ్రికల్చర్ బోర్డుమెంబర్ ఆళ్ల రవీంద్ర రెడ్డి , మాదిక కార్పొరేషన్ చైర్ పర్సన్ కొమ్మూరి కనకారావు, సీకేఐసీ చైర్‌పర్సన్ రామాంజనేయులు, జేసీడీఓ ప్రమోద, డీఎఫ్‌డీఓ సుమతి బాలల హక్కులు, బాలికలు చిన నాటి నుంచే ఏర్పరచుకోవాల్సిన లక్ష్యాల గురించి వివరించారు. కలెక్టర్ బాలికలకు తమ భవిష్యత్ గురించి తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ గురించి, అన్ని రంగాల్లో బాలికలు సాధిస్తున్న విజయాల గురించి తెలిపారు. బాల బాలికలు జాతి సంపద అని, ప్రభుత్వం దిశ చట్టం ద్వారా కల్పిస్తున్న రక్షణ గురించి వివరించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మాధురి, డీసీపీఓ ప్రమోద్‌కుమార్, సీడీపీఓలు కేవీపీ రాజకుమారి, మల్లేశ్వరి, మాధవీలత, ఎన్‌జీఓ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

సమన్వయంతో కులగణన పూర్తిచేయాలి

ఒంగోలు టౌన్: సచివాలయ సిబ్బంది సమన్వయంతో కులగణన పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం కౌన్సిల్ హాలులో జరిగిన కుల గణన సర్వే శిక్షణలో పాల్గొన్నారు. సిటిజెన్ ఔట్రీచ్ ప్రోగ్రామ్ ప్రకారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ తిరగి సర్వే చేయాలని చెప్పారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి, సామాజిక స్థితిగతులను సర్వేలో అప్డేట్ చేయాలని చెప్పారు. సర్వేలో పేర్కొన్న 21 ప్రామాణిక అంశాలను యాప్ ద్వారా ఎలా అప్‌డేట్ చేయాలో వివరించారు. మాస్టర్ ట్రైనీ చంద్ర, ఏసీపీ కె.వెంకటేశ్వర్లు, అడ్మిన్ సెక్రటరీలు, వెల్ఫేర్ కార్యదర్శులు, వీఆర్వోలు హాజరయ్యారు.



మాట్లాడుతున్న నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వర్లు

ఒంగోలు టౌన్: ఒంగోలు నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎం .వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం మినీ బైపాస్ రోడ్డులోని బుల్లెట్ షోరూం నుంచి సంఘమిత్ర హాస్పిటల్ వరకు డివైడర్ మధ్య మెక్కలను తొలగించే పని, నిర్మల్ నగర్ ప్రాంతంలో కాలువలలోని చెత్త తొలగించే పనులను పరిశీలించారు. కార్పొరేటర్ డాకా హనుమా రెడ్డి, డీఈఈ రఘురాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ రైతు ప్రభుత్వం

ఒంగోలు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందజేస్తున్న ఎరువులను 16 డివిజన్‌ల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రాయపాటి అంకయ్య అందజేశారు. ముక్తినూతలపాడు, కేసవరాజుకుంట తదితర ప్రాంతాల రైతులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, వారి సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రుణమాఫీ, బ్యాంకు రుణాలు, ఎరువులు, పురుగు మందులపై సబ్సిడీ అందజేస్తున్నట్లు చెప్పారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా ఆ ధర స్థిరంగా ఉండేలా ప్రభుత్వం చూస్తోందన్నారు.



ఎరువులు అందిస్తున్న అంకయ్య